స్మార్ట్ రోడ్లు పైకి.. అంతర్గత రోడ్లు కిందికి

- ప్రధాన రోడ్డుకు రావాలంటే గుట్టెక్కినట్లే
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ఇబ్బందులు

వరంగల్, జనవరి 2 : ప్రధాన రహదారుల్లో స్మార్ట్ రోడ్లు వేసి అంతర్గత రోడ్లను పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నగరంలో వేసిన స్మార్ట్‌రోడ్లు అంతర్గత రోడ్లకు రెండు ఫీట్లకు పైగా పైకి ఉండడంతో అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఆయా దారుల నుంచి రావడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. స్మార్ట్‌సిటీ నిబంధనల్లో స్మార్ట్‌రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత దానికి అనుసంధానంగా ఉన్న అంతర్గత రోడ్ల రహదారుల నుంచి సులువుగా వచ్చేలా ర్యాంపు నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్లు అంతర్గత రోడ్లను పట్టించుకోవడం లేదు. కొన్నిచోట్ల ట్రాక్టర్ మొరం

స్మార్ట్‌రోడ్డు వెంబడి ఉన్న అంతర్గత రహదారి దుస్థితి

పోసి చేతులు దులుపు కుంటున్నారు. బల్దియా ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

స్మార్ట్‌రోడ్డ వెంట ఇదే పరిస్థితి

వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్, గవిచర్ల క్రాస్ రోడ్డు నుంచి కరీమాబాద్ మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు వేసిన స్మార్ట్‌రోడ్డు వెంట ఉన్న అంతర్గత రహదారులకు వెళ్లే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్మార్ట్‌రోడ్డు కంటే దాని వెంట డ్రైనేజీపైకి ఉండ డం అంతర్గత రహదారులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు బైక్‌లపై వెళ్తూ ప్రమాదాల కు గురవుతున్నారు. అంతర్గత దారుల నుంచి స్మార్ట్‌సిటీ రోడ్డుకు రావాలంటే గుట్ట ఎక్కినంత పని అవుతుందని పోతున్నారు.

కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తాం: ప్రవీణ్ చంద్ర, ఎస్ఈ

స్మార్ట్‌సిటీ రోడ్ల వెంట ఉన్న అంతర్గత దారుల సమస్య మా దృష్టికి వచ్చింది. స్మార్ట్‌సిటీ రోడ్ల నుంచి సులువుగా అంతర్గత రోడ్లకు ప్రయాణించేలా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లదే. టెండర్ నిబంధనల్లో ఉంది. స్మార్ట్‌సిటీ రోడ్లు ఎక్కడ పూర్తయినవో అక్కడ వెంటనే అంతర్గత రహదారుల వద్ద అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

భార్య మరణం తట్టుకోలేక..

గుండెపోటుతో పత్తి వ్యాపారి మృతి

కొమ్మాలు(ఫైల్)

కాశీబుగ్గ, జనవరి 2: భార్య మరణం తట్టుకోలేక వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్‌కు చెందిన పత్తి వ్యాపారి గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో కాటన్ వ్యాపారం నిర్వహిస్తున్న లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ యజమాని పత్తి చిన్న కొమ్మాలు (55) భార్య 9 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి అతడు దిగాలుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు చిన్నకొమ్మాలుకు నివాళులర్పించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

పెట్రేగుతున్న మోటర్ల దొంగలు

బావులు, కెనాళ్ల వద్ద దొంగతనాలు

నల్లబెల్లి, జనవరి 2: మండలంలో విద్యుత్ మోటర్ల దొంగలు పెట్రేగిపోతున్నారు. బావులు, కెనాళ్లు, వరద కాల్వల వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న మోటర్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయి అమ్ముకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమపై అదనపు భారం పడుతున్నదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడెపల్లి గ్రామానికి చెందిన రైతు బచ్చు వెంకన్న రెండు మోటర్లను అపహరించారు. నారక్కపేటలో రైతులు కుడుతాల శ్రీను, కదిరిక శ్రీను, గంగుల ఎల్లయ్య, సాంబయ్యకు చెందిన మోటర్లను దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. కొందరు ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో మోటర్లను ఎత్తుకెళ్తున్నట్లు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మోటర్ మెకా నిక్‌లపై కూడా పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

రైతన్న పొలంబాట

ముమ్మరంగా యాసంగి సాగు పనులు..

ఖానాపురం, జనవరి 2: మండల పరిధిలోని మంగళవారిపేట, వేపచెట్టుతండా, నాజీతండాలో యాసంగి సాగు పనులు ముమ్మరమయ్యాయి. వ్యవసాయ బావులు, బోర్లు ఉన్న రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ట్రాక్టర్లు, నాగళ్లతో పొలం దమ్ము చేస్తూ.. కూలీలతో నాట్లు వేయిస్తూ సాగు పనుల్లో బిజీ అయ్యారు. పాకాల సరస్సు నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు రైతులు నాట్లను ప్రారంభించలేదు. త్వరగా సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

మంగళవారిపేట శివారులో నాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

భాస్కర్‌రెడ్డి(ఫైల్)

శాయంపేట, జనవరి 2 : మద్యం మత్తులో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శాయంపేటలో జరిగింది. ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేటకు చెందిన అబ్బు భాస్కర్ రెడ్డి(33) కూలి పని చేసుకుంటూ జీవిస్తుండేవాడు. ఏడాది క్రితం అతడికి వివాహం జరగగా పాప ఉన్నది. అతడి భార్య రీసన్య ఇంట్లో బోనాల ఫంక్షన్ ఉండడంతో తండ్రి నెలరోజుల క్రితం పుట్టింటికి తీసుకెళ్లాడు. అప్పటినుంచి భాస్కర్‌రెడ్డి ఒంటరిగా ఉంటున్నాడు. ఈ నెల 1న సాయంత్రం తన అన్న రత్నాకర్‌రెడ్డికి ఫోన్ చేసి తాను ఆత్మ హత్య చేసుకుంటున్నానని, రావాలని చెప్పాడు. రత్నాకర్‌రెడ్డి వెంటనే ఇద్దరు శాయంపేటవాసులకు ఫోన్ చేయగా, వారు ఇంటి వద్దకు వెళ్లి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లగా భాస్కర్ రెడ్డి ఫ్యాన్‌కు ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. మద్యం మత్తులో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు లిపారు. మృతుడి సోదరుడు అబ్బు రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సంగెం, జనవరి 2 : గ్రామపంచాయతీ తీర్మానానికి వ్యతిరేకంగా ప్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యూత్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సంగెంలో ప్లెక్సీలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ గ్రామసభ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీల ప్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని ఏకగ్రీవ తీర్మానం చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ, పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్, మండల నాయకులు పోశాల ప్రవీణ్, బొమ్మాల శంకర్, పురుషోత్తం పాల్గొన్నారు.

వానాకాలం ధాన్యం సేకరణ ప్రారంభం

కాశీబుగ్గ, జనవరి 2: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని గోదాంలో వానాకాలం 2024-25 ధాన్యం సేకరణను అదనపు కలెక్టర్ సంధ్యారా ణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిల్లర్లు నిర్దేశిత గడువులోగా ప్రభుత్వానికి బియ్యం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డీఎం సంధ్యారాణి, డీఎస్‌వో కృష్ణయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం సేకరణను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్య

వ్యక్తి అదృశ్యం

సూర్యకర్(ఫైల్)

మడికొండ, జనవరి 2 : మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన ఘటనపై గురువారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రం సుచర్నపూర్ జిల్లా, బినిక గ్రామానికి చెందిన సూర్యకర్(35) గత నెల 28న కొత్తపల్లి శివారులోని ఓ ఇటుక బట్టీలో కూలీగా చేరాడు. 29న సాయంత్రం సరుకుల కోసమని బయటికి వచ్చి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేక పోవడంతో భా ర్య గురువారం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఇంటి నుంచి బయటికి వెళ్లే టప్పుడు ఆకుపచ్చ రంగు టీషర్టు, నల్ల రంగు ప్యాంటు వేసుకున్నట్లు చెప్పారు.

తల్లి సంతకాన్ని ఫోర్జరీ చేసి బ్యాంకు రుణం

నిందితుడితో పాటు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్‌పై కేసు నమోదు

సుబేదారి, జనవరి2: తల్లి సంతకాన్ని ఫోర్జరీ చేసి బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో అప్పు తీసుకొని వేధించిన కొడుకు, ఫోర్జరీ సంతకాలపై బ్యాంకు రుణం మంజూరు చేసిన ఇద్దరు బ్యాంకు అధికారులపై హనుమకొండ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధి రాయపురకు చెందిన ఆసిఫ్ ఎస్‌బీఐ కేయూసీ బ్రాంచ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి. తల్లి గౌసియాబేగంకు వచ్చే రూ. 40వేల ప్రభుత్వ పెన్షన్ ఆధారంతో ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి అదే బ్రాంచ్ నుంచి రూ. 11లక్షల రుణం తీసుకున్నాడు. ఈ విషయాన్ని తల్లి తెలుసుకొని కొడుకును నిలదీసింది. పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా తల్లిని బూతులు తిట్టడంతో కొడుకు, ఫోర్జరీ సంతకాలతో రుణం మంజూరు చేసిన అధికారులపై బాధితురాలు గౌసియాబేగం గురువారం హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కొడుకు ఆసిఫ్, కేయూసీ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

వృద్ధుడికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

వృద్ధులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

చెన్నారావుపేట, జనవరి 2: వృద్ధులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సరోజ అన్నారు. మండలకేంద్రంలో గురువారం వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఎచ్‌వో భద్రయ్య, వైద్య సిబ్బంది పుష్పలీల, సురేందర్, సారియా పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

నర్సంపేట, జనవరి 2: అర్హులు అంగన్‌వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని మాదన్నపేట, నాగుర్లపల్లిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.

నేడు కవి సమ్మేళనం

పోచమ్మమైదాన్, జనవరి 2: సావిత్రీబాయి పూలే 193వ జయంతి సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండ సప్తగిరి కాలనీలోని సాయి స్పందన హైస్కూల్‌లో కవి సమ్మేళనం-సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షుడు బూర భిక్షపతి అధ్యక్షతన నిర్వహించే సదస్సులో ముఖ్య అతిథిగా కేడీసీ రాజనీతిశాస్త్రం హెచ్‌వోడీ డాక్టర్ బీ కవిత, అతిథులుగా అరసం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లేరు వీరస్వామి, ఉమ్మడి జిల్లా సలహాదారు డాక్టర్ కే వెంకట్, స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, నిట్ ప్రొఫెసర్ వలుపదాసు రమ, డైట్ కళాశాల అధ్యాపకురాలు రవ్వ విజయలక్ష్మి పాల్గొంటారని పేర్కొన్నారు.

MYTHRI THEATRES
కిమల్ 70 ఎంఎం ఎ/సి – బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ - ఘట్‌కేసర్

SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	సాయిరామ్ - మల్కాజ్‌గిరి	విజేత ఎ/సి - బోరబండ	ఆరాధన ఎ/సి - తార్నాక
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	అలంకార్ - లంగర్‌హౌస్	రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్	సెన్సేషన్ - ఖైరతాబాద్
శాంతి 70 - నారాయణగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి	సంపూర్ణ - వనస్థలిపురం	VLS శ్రీదేవి - చిలకలగూడ	సాయిపూజ - సూరారం
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి	రంగ ఎ/సి - జీడిమెట్ల	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	గణేష్ ఎ/సి - శంషాబాద్
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్	నర్తకి ఎ/సి - అల్వాల్	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	ముకుంద్ ఎ/సి - మేడ్చల్	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	సాయిరంగ - మియాపూర్	తారకరామ ఎ/సి - కాచిగూడ	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - చందానగర్	మోవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్	ASIAN శివగంగ ఎ/సి - గడ్డిన్నారం
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మోవీటైమ్ ప్లైమాల్ - సనత్‌నగర్	షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	మోవీటైమ్ యస్ఎల్‌బి - గచ్చిబౌలి	ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	లూలూ మాల్ - కూకట్‌పల్లి	ASIAN పినీ స్క్వేర్ - ఉప్పల్	ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	CCPL - మల్కాజ్‌గిరి	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి	పినీప్లానెట్ - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX సత్వనెక్సిస్ మాల్ - కవాడిగూడ	డి.ఎల్.ఎస్ - ఉప్పల్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎఎఎ - అమీర్‌పేట్	పినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	సుధ ఎ/సి - శాలిబండ	ఎఎంబి - గచ్చిబౌలి	టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్	టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	జిపిఆర్ - కూకట్‌పల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
		ఎఎంఆర్ - మౌలాలి		జెపి ఎ/సి - చందానగర్

జెమిని ఎ/సి - వరంగల్	లలిత 70 ఎ/సి - ఇల్లందు	ఏషియన్ నటరాజ్ - సిరిసిల్ల	నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్	మహేశ్వరి - జహీరాబాద్
పివిఆర్ యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	తిరుమల ఎ/సి - సూర్యపేట్	మహేశ్వరి - సదాశివపేట్
రామ్/లక్ష్మణ్ కాంప్లెక్స్ - వరంగల్	మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర - మిర్యాలగూడ	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పొర్ణసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - మంచిర్యాల	కమల ఎ/సి - బైంసా
అశోక ఎ/సి - హన్మకొండ	శ్రీనివాస ఎ/సి - కరీంనగర్	మనోహర్ - నారాయణపేట్	విట్రోప్ ఎ/సి - మిర్యాలగూడ	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	ఏషియన్ ష్యారైజ్ - కరీంనగర్	SVC వెంకటేశ్వర - గద్వాల	సుజన ఎ/సి - చిట్యాల్	తిరుమల ఎ/సి - నిర్మల్
భవాని ఎ/సి- కాజీపేట్	శ్రీనివాస - గోదావరిఖని	పరమేశ్వర - షాద్‌నగర్	రామకృష్ణ ఎ/సి - నకిరేకల్	లక్ష్మి ఎ/సి - కానాపూర్
కాకతీయ ఎ/సి - పరకాల	లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి	SVC నటరాజ్ - నల్గొండ	సాయిబాబా - హుజూర్‌నగర్	మహానంద - లక్ష్మెట్టిపేట్
SVC మూర్తి - మహబూబాబాద్	సీతారామ - మణుగూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	SVC దేవి - నిజామాబాద్	వెంకటరామ - సిరిపూర్‌కాగజ్‌నగర్
SVC కృష్ణ ఎ/సి - జనగాం	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	పివిఆర్ వేణు - నిజామాబాద్	మహేశ్వరి - కొత్తగూడెం
ఏషియన్ సాయిరామ్ - ఖమ్మం	అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట	శివసాయి ఎ/సి - ఐజా	ఉషాప్రసాద్ - నిజామాబాద్	రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - పాల్వంచ	సంధీత 70 ఎ/సి - పెద్దపల్లి	రంగ 70 ఎ/సి - కొదాడ	వి.శాంతి ఎ/సి - కామారెడ్డి	సాయిదత్త ఎ/సి - మెదక్
శాంతి ఎ/సి - మధిర	VLS శ్రీరామ - జగిత్యాల	శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్	అలంకార్ ఎ/సి - సూర్యపేట్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP
లక్ష్మి 70 ఎ/సి - కల్లూరు			పివిఆర్ జెఆర్ - ఆర్మూర్	



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి	పెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	తారకరామ - కాచిగూడ	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	వైజయంతి ఎ/సి - నాచారం	లక్ష్మీకళ - మూసాపేట్
SVC గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	మల్లికార్జున - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీరాములు - మూసాపేట్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా				ఆదిలాబాద్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్	పత్యభాస్కర్ - మణుగూర్	పటరాజ్ ఎ/సి - పాలుజూరాబాద్	MYTHRI మనోహర్ - నారాయణపేట్	మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
రామ్ 70 ఎ/సి - వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	ఏమల్ 70 ఎ/సి - సిరిసిల్ల	SVC రామకృష్ణ - షాద్‌నగర్	వెంకటేశ్వర - మంచిర్యాల
పివిఆర్‌యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - దుమ్ముపేట్	మురళీ డీలక్స్ - జమ్మికుంట	SVC వెంకటేశ్వర - గద్వాల్	వెంకటేశ్వర - మంచిర్యాల
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర	పంధీత ఎ/సి - పెద్దపల్లి	పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట	కమల ఎ/సి - బైంసా
అమృత ఎ/సి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీమాధవ్ ఎ/సి - ఐజ	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
MYTHRI లక్ష్మి - మహబూబాబాద్	వెంకట్రామ ఎ/సి - తాళ్లాడ	లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల	రవి ఎ/సి - నాగర్‌కర్నూల్	శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
SVC దేవి ఎ/సి - జనగాం	సాయిబాలాజీ - నేలకొండపల్లి	నిజామాబాద్ జిల్లా	సాయిరాం ఎ/సి- అచ్చంపేట్	శాంతమహల్ - తాండూర్
జయ డీలక్స్ - పరకాల	శ్రీదుర్గ ఎ/సి - బోనకల్	SVC విజయ - నిజామాబాద్	నల్గొండ జిల్లా	సాయిబాబా - శంకరంపల్లి
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ	కరీంనగర్ జిల్లా	ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్	MYTHRI వెంకటేశ్వర - నల్గొండ	శైలజా ఎ/సి - వికారాబాద్
బాలాజీ ఎ/సి - ములుగు	MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్	పివిఆర్ వేణు - నిజామాబాద్	ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ	భవాని ఎ/సి - పలిగి
సూర్యకళామందిర్ - నెక్కొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పివిఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్	ఏషియన్ శ్రీనివాస - కోదాడ	మురళి ఎ/సి - రాయచూర్
ఖమ్మం జిల్లా	ముక్తాఎ/శ్రీనివాస - కరీంనగర్	ప్రియ 70 ఎ/సి - కామారెడ్డి	నవ్య ఎ/సి - సూర్యాపేట్	చంద్రహాస్ - గంగావతి
MYTHRI కపియస్(అధిక్య) - ఖమ్మం	ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్	మహేశ్వరి - బాన్సువాడ	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్	సంగమేశ్వర - సిద్దనూరు
శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం	MYTHRI రాజేష్ - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - బోధన్	వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్	
SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం	శ్రీరాము ఎ/సి - సుల్తానాబాద్	మహబూబ్‌నగర్ జిల్లా	వసుంధర ఎ/సి - భువనగిరి	
ఉదయ్ భాస్కర్ - భద్రాచలం	యస్ఆర్ సినిమాని - మంథాని	ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్	శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్	
కకాంజలి ఎ/సి - ఇల్లందు	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	MYTHRI శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ	
శాంతి ఎ/సి - పాల్వంచ	సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి	అశోక ఎ/సి - కల్వకుర్తి		



INOX పత్వనెక్సిస్ మాల్ ఎ/సి - కవాడిగూడ 11.30AM
వెంకట్రామ - నోడ్‌పర్ల, శ్రీనివాస - ఆమన్‌గల్, లక్ష్మీపల్లంపహ - బజార్, వెంకట్రామ - తాళ్లాడ, తిరుమల - పాలకుర్తి, తార - మెట్‌పల్లి, రాఘవేంద్ర - భద్రగి, శ్రీలక్ష్మి - అచ్చంపేట్, భవాని - కొత్తకోట, నేషవల - కల్వకుర్తి -PRK Films - 8919077130

SUPER HIT.. 2వ వారం
KALAIPULI S THANU
V CREATIONS
KICHCHA CREATION